# విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి

### లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి

**టేకులపల్లిలో విద్యార్థులకు ఆర్థిక అవగాహన సదస్సు**

**శామ్, జూలై19(కెరటం ప్రతినిధి)**
విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత కల్పించే ఉద్దేశంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న సిఎఫ్ఎల్ టేకులపల్లి సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, టేకులపల్లిలో విద్యార్థులకు ఆర్థిక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి బ్యాంకులు అందిస్తున్న సౌకర్యాలు, పొదుపు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళిక ఎలా రూపొందించుకోవాలి, ఆన్లైన్ పేమెంట్స్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఎక్కడైనా ఆన్లైన్ మోసం జరిగి సొమ్ము నష్టపోతే,



వెంటనే రిజర్వ్ బ్యాంక్ టోల్ ఫ్రీ నెంబర్:1930కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చు అని వివరించారు.



పేదల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎంజేజేబివై, పిఎంఎస్బివై పథకాల గురించి వివరించారు. కేవలం సంవత్సరానికి 436 రూపాయిలు చెల్లించి పిఎంజేజేబివై (ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమ యోజన) స్కీమ్‌లో చేరితే 2 లక్షల జీవత భీమా, 20 రూపాయిలు చెల్లించి పిఎంఎస్బివై (ప్రధాన మంత్రి సురక్ష భీమ యోజన)లో చేరితే 2 లక్షల ప్రమాద భీమా, ఎస్‌బిఐ, ఏపిజివిబి బ్యాంకులు అందించే వ్యక్తిగత ప్రమాద భీమా పథకం ద్వారా 1000 చెల్లిస్తే 20లక్షల ప్రమాద భీమ లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామి రెడ్డి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ నాగేశ్వర రావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






### పేదింటి ఆడబిడ్డలకు సిఎం కేసీఆర్

# కొండంత భరోసా

- కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు
- లబ్దిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**శామ్, జూలై19(కెరటం ప్రతినిధి)**
పేదింటి ఆడబిడ్డలకు సిఎం కేసీఆర్ కొండంత భరోసా అని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కల్యాణి లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా వనమా స్వగృహంలో కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు 55 చెక్కులు పంపిణీ చేసినారు. 35 వార్డ్‌కు చెందిన లబ్ధిదారులకు కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, చైర్పర్సన్ సీతామాలక్ష్మి, స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి చెక్కులు పంపిణీ చేశారు. తదనంతరం వనమా మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతు దేశానికి మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదలకు వరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, తాసిల్దార్ శర్మ, కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, పరమేష్ యాదవ్, బండి నరసింహ, అంబుల వేణు, మోరే రూప, మునిగడప పద్మ , మాచర్ల రాజకుమారి, విజయ్, చారి, విజయలక్ష్మి, లబ్ధిదారులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





### భద్రతపై అవగాహన సదస్సు

**శామ్, జూలై19(కెరటం ప్రతినిధి)**
"నా భద్రత నా భాద్యత – నా భద్రతే నా కుటుంబ భద్రత" అనే అంశంపై జులై 1వ తారీఖు నుండి 31 వరకు సింగరేణి వ్యాప్తంగా జరిగే ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా బుధవారం ఉదయం సెంట్రల్ వర్క్‌షాప్‌లో జనరల్ మేనేజర్ గణపతి రావు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సింగరేణి రక్షణ విభాగం జనరల్ మేనేజర్ గురవయ్య పాల్గొని ముఖ్య వక్తగా ప్రసంగించారు. వ్యక్తిగత రక్షణ, రహదారి భద్రత, రక్షణకు సంబంధించిన అనేక విషయాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. జనరల్ మేనేజర్ గణపతి రావు తన ప్రసంగంలో కార్మికులు తమ దైనందిన జీవితంలో పాటించవల్సిన రక్షణ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెంట్రల్ వర్క్ షాపు కార్మికులతో పాటు మెయిన్ వర్క్ షాపు, 132 కెవి సబ్ స్టేషన్ కార్మికులు, అధికారులు కూడా పాల్గొన్నారు. జి.ఎం. సేఫ్టీ కొత్తగూడెం ఏరియా కుమారస్వామి, సెంట్రల్ వర్క్‌షాప్ డి.జి.ఎం. దుర్గాప్రసాద్ కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి వెంకటేశ్వర రావు, సేఫ్టీ ఆఫీసర్ వేలాద్రి, పి.వీ. కె –5 మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఇతర ఆఫీసర్లు, పిట్ సెక్రటరీ, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.